RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 271 పేజీలు : 8 వెల: రూ : 2 ఆదివారం, 18 - ఫిబ్రవరి 2024

## అసెంబ్లీ వేదికగా

# కేసీఆర్‌కు సీఎం రేవంత్ బర్త్ డే విషెస్.




**వాస్తవ తెలంగాణ** న్యూస్ : అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్షాసన సభ్యుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, 10 సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి.. 40 సంవత్సరాలు రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో తన పాత్రను పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి.. కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి.. తెలంగాణ పునర్నిర్మాణంలో వారి పాత్ర పోషిస్తూ.. ప్రతిపక్ష నాయకుడిగా సభను సజావుగా నడవడానికి.. తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి.. వారికి పూర్తి స్థాయిలో దేవుడు శక్తినివ్వాలని.. కోరుకుంటున్నా అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా నేడు కేసీఆర్ 70వ బర్త్ డే%ొ%రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు అంబారన్నంటనున్నాయి..కేటీఆర్ గులాబీ దళపతి అభిమానులు, పార్టీ శ్రేణులు కలిసి 70 కేజీల కేక్ కట్ చేశారు. అంతేకాదు.. వెయ్యి మంది ఆటో డ్రైవర్లకు యాక్సిడెంట్ హెల్త్ ఇన్సూరెన్స్ కింద లక్ష రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇచ్చారు..అలాగే దివ్యాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ చేశారు%ొ%కేసీఆర్ జీవిత చరిత్ర,

## మేడరం భక్తులకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి ప్రత్యేక రైళ్లు.

వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ కుంభమేళటా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారక్క జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వెళుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. ఇక తెలంగాణ ఆర్టీసీ సైతం మేడారం జాతరకు వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం సైతం రూ. 3 కోట్ల నిధులు కేటాయించింది. ఈ మేరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిధులను మహాజాతరలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉపయోగించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇదిలా ఉంటే మేడారం జాతర కోసం ప్రత్యేక రైళ్లను నడుపుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జాతర జరగనున్న 21వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.గిరిజన ప్రజల సంక్షేమం కోరడంలో మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి తెలిపారు. ఇక ఈ ప్రత్యేక రైళ్ల విషయానికొస్తే.. సిరిపూర్ కాగజ్‌గనర్-వరంగల్ సిరిపూర్ కాగజ్‌నగర్ (07017/07018), వరంగల్-సికింద్రాబాద్-వరంగల్ (07014/07015), నిజామాబాద్-వరంగల్-నిజామాబాద్ (07019/0720) ప్రత్యేక రైళ్లను నడపున్నారు. ఈ రైళ్లు.. ప్రధాన నగరాలైన సికింద్రాబాద్‌బీ హైదరాబాద్, సిర్‌పూర్ కాగజన్ నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భువనగిరి, జనగామ, ఘన్‌పూపర్, కామారెడ్డి, మనోహరబాద్, మేడ్చల్, అలేరు నగరాల మీదుగా వెళ్తాయి.



## చంద్రబాబు సభకు హాజరైన

# అశేష ప్రజానీకం







వాస్తవ తెలంగాణ న్యూస్ : బాపట్ల పార్లమెంట్ పరిధి లో జరిగిన చంద్రబాబు సభ గ్రాండ్ సక్సెస్... ఏర్పాట్ల నిర్వహణ పై బాబు ప్రశంస బాపట్ల పార్లమెంటు సభ్యునిగా తెలుగుదేశం పార్టీ నుండి దగ్గుమళ్ల ప్రసాద్ రావు కు లైన్ క్లియర్. చంద్రబాబు రా కదలి రా. కార్యక్రమంలో దగుమళ్లకు అధినేత అగ్రతాంబూలం

# వైసీపీ ఎంపీ స్థానాలపై

## కొనసాగుతున్న అధినేత కసరత్తు



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ అధినేత జగన్ ముందుకెళ్తున్నారు. వై నాట్ 175 నినాదంతో అడుగులు వేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి%ొ% అభ్యర్థులు మార్పులు చేర్పులు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకూ అసెంబ్లీతో పాటు పార్లమెంట్ స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏడు దశల్లో 65 మందికి పైగా అభ్యర్థులను మార్పులు చేర్పులు చేసిన సీఎం జగన్.. పార్లమెంట్ స్థానాల పరిధిలో ఇద్దరు అభ్యర్థులను కొనసాగిస్తూనే 14 మందిని కొత్తవారిని ఇంచార్జిలుగా నియమించారు.ఇక అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మిగతా వాటిపై ఫోకస్ పెట్టారు సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఇప్పటివరకు రాష్ట్రంలోని అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో ఏడు దశల్లో 65 మందిపైగా అభ్యర్థులను మార్పులు చేశారు. ఇక పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో 16 మందిని ఇప్పటికే ఫైనల్ చేసిన సీఎం జగన్.. ఇప్పటి వరకు నియమించిన 16 స్థానాల్లో 14 మందిని కొత్తవారిని నియమించగా రెండు పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో సిట్టింగ్ లకు అవకాశం కల్పించారు.

## శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వరస సెలవులు వస్తే తిరుమల కొండ భక్త సంద్రంగా మా-రుతుంది. ఇక విద్యార్థుల పరీక్షలు ముగిసి వేసవి సెలవులు వస్తే చాలు నారాయణుడి దర్శనానికి వెళ్ళడానికి ఆసక్తిని చూపిస్తారు. ఈ నేపథ్యంలో మే నెల కు సంబంధించిన తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు ఈ నెల 19వ తేదీన విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది.అంతేకాదు వివిధ ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం 19వ తేదీ నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటల అంటే రెండు రోజుల పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ సేవల కోసం నమోదు చేసుకున్నవారు లక్కీ డీప్ టికెట్ల మంజూరుని మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటించనున్నారు. లక్కీ డిప్ లో టికెట్లు పొందిన భక్తులు తగిన డబ్బులు చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

# ఇన్‌శాట్ 3 డీఎస్

## ప్రయోగం విజయవంతం.

### అభినందనలు తెలిపిన చైర్మన్

వాస్తవ తెలంగాణ న్యూస్ : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్‌వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది.ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి, సముద్ర ఉపరితల వాతావరణం అధ్యయనం చేయనుండగా.. పరిశోధనల కోసం ఇస్రోకు మెరుగైన సమాచారం అందించనున్నది. శాటిలైట్ పదేళ్ల పాటు ఇస్రోకి సేవలు అందించనున్నది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు.అనుకున్న విధంగానే ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎల్‌ఎల్‌వీ-ఎఫ్14 విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇన్‌శాట్ ప్రయోగం విజయవంతమైందని చెప్పేందుకు సంతోషిస్తున్నానన్నారు. నిర్దేశించి విధంగానే రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని.. ప్రక్రియ అంతా సాఫీగా సాగిందన్న ఆయన.. మిషన్‌లో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.ఇన్‌శాట్ 3డీఎస్‌తో ఖచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. భూ, సముద్ర వాతావరణంపై ఖచితత్వంతో సమాచారం సాధ్యమవుతుందన్నారు. ప్రయోగం విజయవంతంగా నిర్వహించిన ఇస్రో బృందానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అభినందనలు తెలిపారు. అంతరిక్షరంగంలో అనేక విషయాలు సాధించామన్నారు. మోదీ ప్రోత్సాహంతో ఇస్రో వరుస విజయాలు సాధిస్తుందని పేర్కొన్నార



# ఉప్పల్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**-బి ఆర్ ఎస్ నేత పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో**

ఉప్పల్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్ రెడ్డి అధ్వర్యంలో ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద ఘనంగా నిర్వహించారు. కేట్ చేసి, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , పోగుల దయాకర్ రెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి , ఆరటికాయల భాస్కర్ ముదిరాజ్ , ఆకుల మహేందర్ , మేకల మధుసూదన్ రెడ్డి , అన్య బాలకృష్ణ , యంజాల మధుసూదన్ రెడ్డి , చింతల నర్సింహ్మా రెడ్డి ,జెట్ట కిషోర్ ,వర్కల భుజేందర్ గౌడ్ , పంగ రాజేశ్వర్ రెడ్డి , కాయ హనుమంత్ , గౌరిగె ఐలేష్ , మస్కా సుధాకర్ , కృష్ణమా చారి , బోరంపేట రవి ముధిరాజ్ , బర్ల కృష్ణ కురుమ , మించ కృష్ణ గౌడ్ , మేడిపల్లి నవీన్ చారి , ముదిగొండ జగన్ , బుడిద జహంగీర్ గౌడ్ , ముత్యంగారి శివ , గిర్మాజీ శ్రీనివాస్ చారి , బుత్కూరి నవీన్ గౌడ్ ,చిలుగూరి శ్రీకాంత్ ,బండారం లక్ష్మణ్ గౌడ్ , బజార్ హరి కృష్ణ గౌడ్ , కుశంగుల సతీష్ ముదిరాజ్ , సతీష్ చారి , మన్నె ఆంజనేయులు , అల్లా బాషా ,బచ్చా నర్సింహ , నరేష్ గౌడ్ , మస్తాన్ , నరేందర్ చౌదరి , మార్కెట్ అనిల్ , యుగేందర్ రెడ్డి , జెన్ని రాజు , కాయల చందు , మహిళా నాయకురాలు అన్‌రెడ్డి కల్పనా రెడ్డి , జీనత్ బీ ,శ్యామల , లత , సుజాత , కావ్య , హీనా , రేషు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ స్థానాలన్నీ కైవసం చేసుకోవాలి



**మాజీ కేంద్రమంత్రి దిగ్విజయ్ సింగ్**

రామంతపూర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు నేతలందరూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా కార్యకర్తలు నేతలు ఇప్పటినుంచే కృషి చేయాలని సూచించారు.

# కులగణనపై అసెంబ్లీ తీర్మానం పట్ల ఉప్పల్ లో సంబరాలు





**-పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పరమేశ్వర్ రెడ్డి**

చిలుకానగర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఉప్పల్ లోని చిలుకానగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పూలే చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పరమేశ్వర్ రెడ్డి పాలాభిషేకం చేసి మాట్లాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డీ ,బజారు జగన్ గౌడ్ , ఆగమ్ రెడ్డి , ఉప్పల్ ఏ బ్లాక్ బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు పెంటయ్య , ఏ బ్లాక్ ఎస్ సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ , ఏ బ్లాక్ మహిళ అధ్యక్షురాలు అమరేశ్వరి , సీనియర్ నాయకులు కొంపెల్లి బాలరాజు , చిల్కనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు , ఉపాధ్యక్షులు ఎడ్ల అంజయ్య , ప్రధానకార్యదర్శి నల్లవెల్లి మహేందర్ , కర్యదర్శి సురేష్ గుప్త , డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్ , డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్ , డివిజన్ ఎస్ సీ సెల్ అధ్యక్షులు పస్తం శ్రీరాములు , డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుశీల , డివిజన్ యూత్ అధ్యక్షులు సత్యం , జగదీష్ ,హాసన్ ,ఫణి కుమార్ ,మన్నన్ , రాజేష్ , ఎం.రాజేష్ , దేవిడ్ పి.రమేష్ , కిరణ్ ,భాస్కర్ , శేఖర్ ,రాము గౌడ్ , రాజు , శోభా రెడ్డి , ప్రేమలత ,బండారి జ్యోతి ,పీసీ భాగ్యలక్ష్మి ,సుమత ,గీత ,సునీత ,శ్రీలత , సంధ్య ,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ 70వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







రామంతపూర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ ప్రధాత , తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 70 వ జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ ప్రభుత్వ హెూమియోపతి వైద్యశాలలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి, ఆత్మగౌరవ పతాక ఎగరేసిన నాయకుడు,హక్కులు, వాటాలకు అన్యాయం జరిగితే పోరుగళమై గర్జించే కేసీఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున

# బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు





**-కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

చిలుకా నగర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి, బాణాసంచార కాల్చి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ అధ్యక్షులు పాలే నర్సింగ్ రావు ,ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య నాయకులు అందరూ కలిసి మొక్కలు నాటి, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు లాంగ్ లీవ్ ,లాంగ్ లీవ్ , కేసిఆర్ అని నాదాలతో చిల్కానగర్ చౌరస్తా హెూరెత్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇటువంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ముక్య నాయకులు,నాయకురాలు,ఉద్యమ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గోన్నారు .

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ వర్ధన్ గుప్తా

ఉప్పల్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉప్పల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, మణి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి రాజవర్ధన్ గుప్తా కేసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ వర్ధన్ గుప్తా మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో విరసిల్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగొట్టాలని పేర్కొన్నారు.



# ఉప్పల్ లో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు




ఉప్పల్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఉప్పల్ గాంధీనగర్ లో గల బాలికల చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో శనివారం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బాలికలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత గౌరవనీయులైన కెసిఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఇప్పటికే ప్రజలు గౌరవ కేసీఆర్ అందించిన సుపరిపాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కు చెందిన నాయకులు ఇర్శాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసే దాతలు దేవుళ్ళతో సమానం



**-జయసింహ ఫౌండేషన్ చైర్మన్ జయసింహ గౌడ్**

రామంతపూర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):రామంతాపూర్ ప్రధాన రహదారి పెద్ద చెరువు ఎదురుగా ఉన్న సిమ్ లైన్ ఫిట్నెస్ జిమ్ లో శనివారం జయసింహ ఫౌండేషన్ చైర్మన్ జయసింహ గౌడ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది ,75 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జయసింహ మాట్లాడుతూ రక్తదాతలు దేవుళ్ళతో సమానమని రక్త దానం చేస్తే రక్తంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారందరికో జీవం పోస్తున్నారని అన్నారు. సమాజ సేవ చేయడానికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అదే విధంగా పలు జిమ్.లలో వ్యాయామం చేసే యువతీ యువకులు తమ రక్తం దానం చేయటానికి ఆసక్తి చూస్తూ పేర్లు నమోదు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు.

# కుల గణనపై అసెంబ్లీ తీర్మానం పట్ల రామంతాపూర్ ,హబ్సిగూడ డివిజన్ అద్వర్యం లో సంబరాలు

**–పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి**

రామంతపూర్, ఫిబ్రవరి 17 ( వాస్తవ తెలంగాణ ):రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల రామంతాపూర్ ,హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పూలే విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమానికి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామంతాపూర్ పెద్ద చెరువు పయిన ఉన్న పూలే విగ్రహానికి రజిత పరమేశ్వర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి మాట్లాడారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫీక్, ఏ –బ్లాక్ ప్రధాన కార్య దర్శి సుర్వీ మురళి గౌడ్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు రఫిక్, తవిడబోయిన గిరిబాబు, హబ్సిగూడ డివిజన్ అద్యక్షుడు విజయ్ కుమార్ రామంతాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,బీసీ సెల్



అద్యక్షుడు సతీష్ గౌడ్,ఎస్సీ సెల్ అద్యక్షుడు ముత్యాల బాబు,9వ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,కరిపే శంకర్, బుక్కా సురేష్,బెస్త భాస్కర్, కరిపే అనిల్, లింగం అన్న,సందీప్, గరిక సుధాకర్,జిల్లు,సత్తన్న, రఘు,ముత్యాల జంగయ్య, సీమ కండ్ల జంగయ్య,రఘు, గణేష్, కాయ ఉపేందర్, పెంటయ్య, జంగారెడ్డి, శంకర్, నయీం,అశోక్,సచిన్,చింటూ, విశాల్, షకీల్, పాల్గొన్నారు .

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసిన నీలం మధు

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటానె–ఛరువు మండలం చిట్కుల్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ శనివారం సంగారెడ్డి లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి సూచనలు సలహాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



# సింగరేణి లకు ఆయుర్వేద మెడికల్ క్యాంపు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:సింగరేణి సేవా సమితి ఆర్జీ–1 ఏరియా ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ డా: విశ్వనాధ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు ఆయుర్వేద మెడికల్ క్యాంపును 19న సోమవారం ఉదయం 10.00 గం.ల నుండి సా:6.00 గం.ల వరకు నిర్వహిస్తున్నారు.ఇట్టి మెడికల్ క్యాంపులో వివిధ రకములైన ఆనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలా వ్యాధులు ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధులకు కోసం ఈవైద్య శిబిరము నిర్వహించుచున్నారు.ఇట్టి అవకాశమును పారిశ్రామిక ప్రాంత ప్రజలు సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగించుకొనగలరని తెలియజేయజేయనైనది.



# అనారోగ్యంతో ఫోటోగ్రాఫర్ మృతి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన గాలి సతీష్ బాబు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వృత్తి నిర్వహిస్తూ అనారోగ్యంతో ఈరోజు ఉదయం మరణించాడు సతీష్ కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు సుమారు 15 సంవత్సరాల నుండి ఫోటోగ్రఫీ వృత్తిని నిర్వహిస్తూ నివసించేవాడు రెండు సంవత్సరాల నుండి క్యాన్సర్ తో బాధపడుతూ శనివారం ఉదయం సతీష్ మరణించారు వారి మరణాన్ని తీరని లోటు అంటూ గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి నివాళులు అర్పించి సంఘీభాగంగా వారి అంతిమయాత్ర ముగిసేంతవరకు బంద్ ను ప్రకటించారు.



# ఘనంగా పోరాట యోధుని పుట్టిన రోజు వేడుకలు.

## 70వ ప్రాయంలోకి కేసీఆర్..

వాస్తవ తెలంగాణ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బర్త్‌డే నేడు. గులాబీ బాస్ 70వ జన్మదిన వేడుకల్లో భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తారు పార్టీ కార్యకర్తలు. కేసీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు. ఆయన ఒక స్వప్నం, ఒక లక్ష్యం, ఒక సంకల్పం, ఒక వ్యూహం, ఒక పోరాటం. చిన్న నాయకుడుగా ప్రారంభమై నేడు దేశరాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారు. ఈయన పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు వీల్ చెయిర్లు, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, ప్రమాద బీమా పత్రాలు అందించనుంది బీఆర్ఎస్. తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక తెలంగాణ సాధించి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్‌కు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకోవడంతో ఆయన పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది.ఎన్నికల ఫలితాల తర్వాత ఫామ్‌హౌస్‌లో కాలుజారి పడిపోవడంతో కేసీఆర్‌కు యశోదా ఆసుపత్రిలో తుంటి ఎముక మార్పిడి నిర్వహించారు. ఈ మధ్యే కోలుకున్న కేసీఆర్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు కూడా స్వీకరించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకున్నా ఇటీవల నల్గొండలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికలకు అజెండాను కూడా సిద్ధం చేసిన ఆయన మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకునేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నారు.



తెలంగాణకు అసలైన ప్రాతినిధ్యం వహించేది బీఆర్ఎస్ పార్టీయేనని ఘంటాపథంగా చెప్పారు.ఈ తరుణంలో ఆయన 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్గాలు నిర్ణయించాయి. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ప్రముఖుల సమక్షంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహించనున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు బీఆర్ఎస్ నేతలు. కేసీఆర్ రాజకీయ నేపథ్యంపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శిస్తారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అధిష్టానం సూచించింది.

# మేడ్చల్ 23వ వార్డును అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్ష్యం

**- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 34లక్షల రుపాయలతో మహవీర్ చౌరస్తా నుండి స్వచ్ మార్ట్ వరకు జరిగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఓపెన్ మోరి గా ఉండేదని ఓపెన్ మోరి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునేవారని మాజీ మంత్రి వర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సహకారంతో 23వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచుతానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్,కాంట్రాక్టుకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ లావణ్య పట్టణ పుర



ప్రముఖులు,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కంది నర్సరీని పరిశీలించిన డి ఆర్ డి ఓ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం : సంగారెడ్డి జిల్లా కంది మండలం నర్సరీని డి ఆర్ డి ఓ జ్యోతి శనివారం పరిశీలించారు హరితహారం కోసం పెంచుతున్న మొక్కలు ఎలా ఉన్నాయో చూశారు రాబోయే దేశంలో మొక్కలు ఎండిపోకుండా సందర్శించాలని అధికారులకు సూచించారు జూన్లో నిర్వహించే హరితహారానికి ఒక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు ఆమె వెంట వివిధ రకాల శాఖల మండల అధికారులు ఉన్నారు అంతకుముందు ఆఫీసులో.ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి కంది మండలాన్ని సందర్శించారు మండలంలోని కొనసాగుతున్న ఉపాధి పనులపై సమీక్షించారు మండలంలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని సంబంధిత ఏపిఓ గురుపాదం లో ఆదేశించారు. నర్సరీలు ఉన్న టార్గెట్లను పూర్తిచేయాలని ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు ఈ సందర్భంగా



ఎంపీడీవో శ్రీనివాస్ డిఆర్డిఓ గాజువాకప్పి సన్మానించారు ఎంపీడీవో శ్రీనివాస్ ఏపీఓ ఈసీ టీఏ తదితరులు ఉన్నారు

# రాయవరం లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

**పేదవారికి ఆర్థిక సహాయం తో కెసిఅర్ కూ శుభాకాంక్షలు తెలిపినా గ్రామ కమిటీ**

కూకునూర్ పల్లి మండల్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సిద్దిపేట జిల్లా రాయవరం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎక్కలదేవి శ్రీశైలం, సీనియర్ నాయకులు గణేష్, స్వామీ, యూత్ అధ్యక్షులు నాగరాజు మరియూ కమిటీ అధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ తెలంగాణ ఆశ జ్యోతి, దిశ నిర్దేశ, తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజునూ రాయవరం ప్రజలు పార్టి సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఆర్థిక సహాయం చేసిన గ్రామ కమిటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిర్ పుట్టినరోజు సందర్బంగా పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవల్లన్న కెసిఆర్ ఆశయాన్ని శిరసవహిస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాయవరం వాస్తవ్యులు గుళ్ళపల్లి ఉపేందర్ కుటుంబానికి 2000/వేలు, మరియూ మహమ్మద్ ఇబ్రహీం కుటుంబానికి 3000/వేల చొప్పున రాయవరం బిఆర్ఎస్ కమిటీ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కొండ స్వామి, గణపురం గణేష్, కుమ్మరి నర్సింలు, ఎక్కలదేవి బాల్నర్సు,రాగం దుర్గయ్య, బినమైన కర్ణాకర్, గుర్రం





మల్లేశం,రాగం నాగరాజు, బూడిద రమేష్, కుక్కల రాజు, పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా: జర జాగ్రత్త దొంగలున్నారు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో తాళం వేసిన వెళ్లే లక్ష్యంగా జిల్లాలో చోరీలు పెరుగుతున్నాయి పల్లెలు పట్టణాల్ని తేడా లేకుండా దొంగలు ఇళ్లలో చొరబడి సొత్తు కాజేస్తూ పరారవుతున్నారు. కొన్ని చోట్ల సీసీ కెమెరాలు సాయంతో పోలీసులు కేసులో చేదించి సత్తు రికవరీ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో సవాల్గా మారింది జిల్లా పోలీసు అధికారులు గస్తీని పెంచి సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సంగారెడ్డి పట్టణవాసులు మాత్రం తాళాలు వేసి పట్టణాలకు గాని పెళ్లిళ్లకు గాని పేరంటాల గాని వెళ్లాలంటే భయపడుతున్నారు అలాంటప్పుడు పోలీసులు దస్తిపించి జాగ్రత్త వహించాలని ప్రజలు సూచించారు.



# శంకర్ పల్లి లో ఘనంగా కేసీఆర్ జన్మదినోత్సవం

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని శంకరపల్లి మున్సిపల్ లో చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కే గోపాల్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పుర–స్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రమౌళి, లక్ష్మమ్మ రాంరెడ్డి, సి హెచ్ అశోక్, గండేటి శ్రీనాథ్ గౌడ్, గోపాల్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా, కొత్తపల్లి ఎంపీటీసీ శోభ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి , మండలం మైనార్టీ సెల్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఫరీద్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్



రఘునందన్ రెడ్డి, యూత్ అధ్యక్షులుఇంద్రసేనారెడ్డి , నాయకులు దండు రామ్మోహన్ , విఠోబా, చందు గౌడ్, సయ్యద్ సలీం, మధు, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# “రెడీమిక్స్ లారీ డ్రైవర్ కి న్యాయం చేసిన”



**–బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:బొల్లారం మున్సిపల్ బొల్లారం ఇండస్ట్రీ ఏరియా “రెడీ మిక్స్”లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గర హుస్సేన్ అనే వ్యక్తి డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా అతను పని చేయడం జరుగుతుంది... డ్రైవర్ హుస్సేన్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... హుస్సేన్ కు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి హుస్సేన్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి దగ్గరికి వెళ్లి హుస్సేన్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ హుస్సేన్ కి ఇప్పించడం జరిగింది... హుస్సేన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకురు లో వైసిపి పార్టీదే విజయం అంటున్న ప్రజానీకం..

**నిత్యం ప్రజలతో మమేకమవుతున్న వైనం**
**- గ్రామాల్లో మహిళలు ప్రజలు ప్రజా ఆదరణ**
**- ఘనంగా విక్రమ్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న దృశ్యం.**



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే 2024 శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వై నాట్ 175 అనే నినాదాన్ని నిజం చేయాలనే ఆత్మకురు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్ర ప్రారంభించిన నాటి నుంచే ఒక్కసారిగా ఈ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లకు గుండెల్లో దడ మొదలైంది దీనికి కారణం లేకపోలేదు పార్టీలో అందర్నీ కలుపుకొని పోయి కులం మతం ప్రాంతం పార్టీ రాజకీయం విభేదం ఎలాంటి వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరితో ఎంతో ఓర్పు నేర్పుగా వారి సమస్యలు విని పరిష్కరిస్తూ ప్రజాపాలనపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వర్గాల ప్రజలకు నియోజకవర్గ తరఫున సంబంధిత శాఖ అధికారులు ద్వారా ప్రజలకు సేవ చేస్తున్న దృశ్యం మరుపురాని విషయాలు అని నియోజకవర్గ



ప్రజలు చెప్పుకుంటున్నారు వాస్తవానికి ఈ నియోజకవర్గం లో ప్రతి పక్ష పార్టీ నేతలకు ఇక్కడ ఓటమి భయం పట్టుకుంది.గ్రామాల్లో విజయీభవ యాత్ర కార్యక్రమానికి శ్రీకారం తో ప్రజల్లో అనూహ్యమైన స్పందన లభించడంతో పార్టీ కార్యకర్తల్లో నాయకుల్లో పార్టీలో జోష్ పెరిగింది ఆత్మకురు నియోజకవర్గంలోని ఆరు మండల గ్రామ పంచాయతీల్లో విజయీభవ యాత్ర శ్రీకారం చుట్టి నా వద్దకు ఏపార్టీ రాజకీయ నాయకుడైన సరే నేరుగా వచ్చి ఎలాంటి రాజకీయ సిఫారస్తులకు తావు లేకుండా ప్రభుత్వ రూల్స్ ప్రకారం తమ తమ పరిధిలో ఉన్న పనుల విషయం పెండింగ్లో ఉన్న సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చి సమస్యను వెంటనే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సత్వ-రమే పరిష్కరించే మార్గముగా చర్యలు చేపడుతున్నారని అందువల్లనే ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి కి ప్రజా ఆదరణ రోజు రోజుకి పెరుగుతుంది అని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. విక్రమ్ రెడ్డి విజం-యీభవ యాత్ర కు శ్రీకారం చుట్టడం ఎంతో శుభ సూచికమని పల్లెల్లో ఉన్న బడుగు బలహీన పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు చెప్పుకుంటున్నారు సౌమ్యుడు మృదు స్వభావి అందరివాడు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు గొప్ప మనసున్న గొప్ప విద్యావంతులు మేకపాటి విక్రమ్ రెడ్డి కి ప్రజలు గ్రామాల్లో బ్రహ్మరథం స్వాగతం పలకడం తెలుగుదేశం పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు ఆత్మకురు నియోజకవర్గం పరిధిలో ఫ్యాన్ గాలికి ప్రజలు పూర్తిసా-ధయిలో మద్దతు ప్రకటిస్తున్నారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో భారీగానే వలసలు ప్రారంభమైనవి మరి కొన్ని రోజుల్లో తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మరి కొంతమంది నేతలు వైసిపి తీర్థం పుచ్చుకోబోతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. విధివిధానములో ఆయన ప్రజలతో మమేకమై ప్రజల్లో ఒక్కడిగా ఉ ండిఅందరితో కలిసి మెలిసి తిరుగుతున్న గొప్ప మనసున్న మంచి నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతుండడమే కాకుండాఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి కి ప్రజా మద్దతు రోజురోజుకి పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. దీంతో ఆత్మకూరు వైసిపి పార్టీ జెండా గెలుపు ఖాయమని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణను న్యూస్ ప్రతినిధి మాణిక్యం :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి జెడ్పిటిసి కొండల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్, విజయేందర్ రెడ్డి వెంకటేశ్వర్లు నర్సింలు తదితరులు పాల్గొన్నారు పార్టీ కార్యకర్తలు అందరు కలిసి పండగ వాతావరణం లో కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

# పత్తేపురం ఫ్లైఓవర్ కింద గ్యాస్ పైప్ లైన్ గుంతలో పడి వ్యక్తి మృతి



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల కేంద్రంలోని ఫతేపూర్ ఫ్లైఓవర్ కింద గల గ్యాస్ పైప్ లైన్ గుంతలో పడి వ్యక్తి మృతి ఈ సందర్భంగా శంకర్పల్లి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హనుమగల రవీందర్ తండ్రి చంద్రయ్య వయసు 38 సంవత్సరాలు గల వ్యక్తి 16 ఫిబ్రవరి నాడు ఇంట్లో నుండి బయటకు వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు అని 17 ఫిబ్రవరి నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఫతేపురం బ్రిడ్జ్ కింద గల గ్యాస్ పైప్ లైన్ గుంతలో రవీందర్ శవం లభించిందని ఈ విషయం మీద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్ పల్లి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# బౌరంపేట్ గ్రామం లో ప్లాస్టిక్ పైన అవగాహన

**కాటన్ బ్యాగ్ బ్యాగులు పంపిణీ చేసిన కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి**




దుండిగల్,వాస్తవ తెలంగాణ న్యూస్:దుండిగల్ మున్సిపాలిటీ బౌ రంపేట్ గ్రామం లో ప్లాస్టిక్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం కాటన్ బ్యాగ్ బ్యాగులు పంపిణీ చేసిన కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమం వి ఓ లు సీహెచ్ రమాదేవి, పి నీరజ అంగన్వాడీ టీచర్ సరిత పాల్గొన్నారు బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బౌరంపేట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ దయచేసి ప్రతి ఒక్కరూ ఎక్కడైనా షాపింగ్ కు కానీ, కూరగాయల మార్కెట్ కు గాని విధిగా చేతి సంచులు తీసుకొని వెళ్లాలని దీనివల్ల ప్లాస్టిక్ వాడకం తగ్గి క్యాన్సర్ మహమ్మారి నుండి ప్రజలను మరియు ప్రకృతి కి కాపాడినవారము అవుతాం అని సూచించడం జరిగింది. మరియు ఉదయం ఇంటి ముందుకు చెత్త బండి వచ్చినప్పుడు ఇళ్లలో తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి తడి చెత్త ఎరువుగా పొడి చెత్త (ప్లాస్టిక్, ఐరన్, ఏవైనా పరికరాలు) విడి విడిగా వేరు చేసి అమ్ముకొని ఆర్థిక%శీ%గా కూడా లాభ పడొచ్చు లేదా చెత్త బండి వారికి వేరు చేసి ఇవ్వాలని తద్వారా వారికి పని సులభం అవుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగారం లో కోలాహలంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ కమిటీ అధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగణ దిశ నిర్దేశ, అపర భగీరథుడు కెసిఆర్ జన్మదిన వేడుకలు నాగారం మున్సిపాలిటీ లో ఘనంగా జరిగాయి. కెసిఆర్ జన్మదిన సంధర్భంగా నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తెళ్ళా శ్రీధర్, నాయకుల చేత కెక్ కట్ చేసి, కెసిఆర్ కూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి కెసిఆర్ పాలన, పథకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి , వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్,మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు తేళ్ళ శ్రీధర్, కౌన్సిలర్స్ , కో ఆప్షన్ సభ్యులు,కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, మాజీ వర్డ్ మెంబర్ చిన్నం రాజు సాయినాథ్ గౌడ్,యూత్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు య-ువకులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు : సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం



సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్) : అనితర సాధ్యుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ప్రముక వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ లు అన్నారు. సంక్షేమ సారధి, పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందజేసి దేశానికి దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనిచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 14ఏళ్ళు పోరాటం చేసి సావు అంచులకు వెళ్లి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాడనీ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదినోత్సవన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కుడి భుజంగా ఉన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మనందరికీ అండగా ఉ న్నారని ఆయన మార్గదర్శనంలో మనమంతా ముందుకు సాగుదాం అన్నారు.ప్రజల దీవెనలే కెసిఆర్ కు శ్రీరామరక్ష అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ల ఆకుల లవకుశ, చింతలపాటి భరత్ మహజన్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు బత్తుల రమేష్, సుంకరి రమేష్, వెంపటి సురేష్, సల్మా మస్తాన్, కరుణ శ్రీ,, గోనె అశోక్, శిరపంగి నాని తదితరులు ఉన్నారు.

# కూచారంలో ఘనంగా కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు, గజ్వేల్ శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలు కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ ఆసుపత్రి సహకారంతో ఘనంగా నిర్వహించారు.కేసీఆర్ 70వ జన్మదిన వేడుకల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మెదక్ జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీమతి ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా దాదాపు 200 మంది గ్రామస్తులు ఈ ఉచిత వైద్య శిబిరంలో తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకుని, మందులు తీసుకున్నారు. అలాగే కేసిఆర్ జన్మదినం సందర్భంగా 70 మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పురం రవి ముదిరాజ్, వైస్ ఎంపిపి విఠల్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగాల రమేష్ గౌడ్, రంగాయిపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం, కాళ్ళకల్ మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వర్గంటి రాహుల్ రెడ్డి, దండుపల్లి మాజీ ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, సీఎంఆర్ ఆసుపత్రి పీఆర్వో దుర్గా ప్రసాద్ రెడ్డి, కూచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల వీరేష్ గౌడ్, నాయిని నందు గౌడ్, వంగాల సాయి గౌడ్, యావపురం క్రిష్ణ, చాకలి సుధాకర్, కర్రె క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**దేశ నలుమూలల నుంచి పాల్గొన్న 154 మంది ప్రతినిధులు- 58 మంది పత్ర సమర్పణ**





పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలో 'పర్యావరణ, సామాజిక, పాలనలో సమకాలీన సమస్యలు' (ఈఎస్జీజీ) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. దేశం నలుమూలల నుంచి దాదాపు 154 ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో 58 మంది పత్ర సమర్పణ చేశారు.ఈ రెండు రోజుల సదస్సులో నిపుణులు, మేధావులు, ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, కార్పొరేట్ పద్ధతులు, పెట్టుబడి వ్యూహాలు, నాటాదారుల అభిప్రాయాలతో సహా ఈఎస్ జీ కి సంబంధించిన విస్తృత శ్రేణి అంశాలను చర్చించారు. సమావేశంలో ముఖ్య వక్తలు, ప్యానెలిస్టులు ఈఎసీ పద్ధతులను అనులు చేయడంలో సవాళ్లు, అవకాశాలను, ఈఎసీలో సాంకేతికత పాత్ర, ఈఎసీ విధానాలు, నిబంధనలలో అభివృద్ధి చెందుతున్న ధోరణులను ప్రస్తావించారు. వ్యాపార స్థిరత్వం కోసం ఈ ఎస్ జీ అమలులో నాటాదారుల అభి-ప్రాయాలు, ఆందోళనలను అర్థం ప్యానెల్ చర్చలు, పత్ర సమర్పణలు లోతైన అవగాహనను కల్పించాయి. ఆయా ప్లీనరీ సెషన్లు, పత్ర సమర్పణలకు ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన నిపుణులు అధ్యక్షత వహించారు.గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్ఛార్జి డైరెక్టర్ డాక్టర్ కీర్తి గుప్తా ముగింపు ఉత్సవంలో సదస్సు విజయవంతం కావడం పట్ల హర్షం వెలిబుచ్చారు. అందుకు సహకరించిన ప్రతినిధులు, చేయ-ూతనిచ్చిన స్పాన్సరర్లు ఐఎస్ డీసీ, నాబార్డులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సదస్సు నిర్వాహకుడు డాక్టర్ గుత్తి ఆర్.కె.ప్రసాద్ వందన సమర్పణతో ఈ రెండు రోజుల సదస్సు ముగిసింది. పలువు-రు ప్రతినిధులు సదస్సు నిర్వహణ తీరు, గీతం అతిథ్యాలను ప్రశంసించారు.

# ఓటు అనే ఆయుధంతో వైసిపీ అరాచక పాలనకు చరమ గీతం పాడుదాం

## వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి : బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బాపట్ల నియోజకవర్గము నుండి ప్రజలు వేలాదిగా ఇంకొల్లు లో జరిగే రా కదలి రా కార్యక్రమనకు స్టువర్ట్ పురం గ్రామం వద్ద నుండి భారీ బహిరంగ సభకు సుమారు 15వేల మంది బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బయలుదేరారు.ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ...ఓటు అనే ఆయుధంతో వైసిపీ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని అన్నారు వైసిపీ ప్రభుత్వం లో పంట కాల్వలు, మురుగు కాల్వలు బాగుచేయకపోవడం వలన రైతులు పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడ్డారు అన్నారు రాష్ట్రము అభివృద్ధి చెందాలి అంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంకిర్ణ ప్రభుత్వం తోనే ప్రజలు సంతోషం గా వుంటారన్నారు

# వాలంటీర్లే గొప్ప ప్రజా సేవకులు ఎంపీ ఆదాల



**విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరు వాలంటీర్లు**
**20, 21, 22, 23, 24, 25 డివిజన్ల వాలంటీర్లకు ఘన సన్మానం**
**వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, రూరల్ ఇన్చార్జ్ ఆదాల**



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : సమాజాభివృద్ధిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో భాగస్తులైన వాలంటీర్లు నాయకుల కంటే కూడా గొప్ప ప్రజా సేవకులని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ మేరకు శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 20, 21, 22, 23, 24, 25 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో ఆయా సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో అత్యంత కీలకంగా ప్రజలకి సేవలు అందిస్తున్న వాలంటీర్లను ఘనంగా సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో వాలంటీర్లకు గొప్ప మేలు జరిగే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను అనేకమార్లు సీఎం జగనన్నకు వాలంటీర్ల సేవలు, వారి సమస్యలపైన చర్చించడం జరిగిందని తప్పకుండా భవిష్యత్తులో వాలంటీర్ల సేవలు గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం మంచి పరిణామన్నారు. మీ సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర గౌరవ పురస్కారాలతో సత్కారం అందించడం మీ సేవకు గుర్తింపు ఇవ్వడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 20వ డివిజన్ ఇన్చార్జిలు రావు శ్రీనివాసరావు( ఆర్ఎస్ఆర్ ), తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్ - 2 వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు భాస్కర్ రెడ్డి, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ -2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, 24వ డివిజన్ ఇన్చార్జిలు నీళ్ల సునీల్ యాదవ్ ఉడత మురళి యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, అన్నరెడ్డి శేఖర్, రామలింగారెడ్డి జగదీశ్ రెడ్డి, 25వ డివిజన్ ఇంచార్జ్ షేక్ నవాబ్ జాన్, కో-ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలాలకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని వ్యవసాయ పొలాలకు 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య శనివారం డిమాండ్ చేశారు. ఉదయగిరి మండల పరిధిలోని బండగానిపల్లె పంచాయతీ కృష్ణారెడ్డి పల్లెలో పసుపు పంటను పరిశీలించారు. ఆ సరే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయ పొలాలకు 9 గంటల విద్యుత్తు సరఫరా ఉండేదని ఈ ప్రభుత్వంలో ఏడు గంటల విద్యుత్ సరఫరా చేయడంతో పంటలు నీటిపారుదల కాక ఎండిపోతున్నాయన్నారు. అలాగే గతంలో కరెంట్ ఇచ్చినట్లు ఇప్పుడు కూడా అలాగే ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మీ సహకారంతో మరింతగా ప్రజల్లోకి : ఎమ్మెల్యే మేకపాటి

**మీడియాతో ఆత్మీయ సమావేశం**



ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి)బీప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియా మిత్రులు తమ పూర్తి సహకారం అందిస్తే ప్రజలకు మరింతగా సేవలు అందించేందుకు వీలవుతుందని, ఆ దిశగా మీడియా మిత్రులు సహకారం అందించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.
శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆత్మకూరు నియోజకవర్గ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా రెండు సంవత్సరాల కాలంలోనే సీనియర్ రాజకీయ నాయకులను తలదన్నే విధంగా ప్రణాళికాబద్ధంగా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇంటి స్థలాలు లేని జర్నలిస్టులకు తప్పనిసరిగా ఇంటి స్థలాలు అందించే విధంగా ఎమ్మెల్యే మేకపాటి సహకారం అందించాలని, ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేకపాటి ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలోకి వస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యునిగా రెండేళ్ల కాలంలో మీ అందరి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనలు, కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి ప్రజల ఆశీర్వాదం పొందామని, రానున్న రోజుల్లో మీరు కోరినట్లుగా ఇంటి స్థలాలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం జర్నలిస్టులు ఒక కమిటిగా ఏర్పడితే పని మరింత వేగంగా, సులభంగా అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను చిరుకానుకలతో సత్కరించారు.

# నెల్లూరు వైసీపి ఎంపీ అభ్యర్ధిగా అరబిందో ఫార్మా ఎండి శరత్ చంద్రారెడ్డి



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి ఎంపిక విషయం రోజు రోజుకూ సస్పెన్స్ థ్రిల్లర్ ను తలపిస్తుంది. మొదటగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిక చేయగా ఆయన ప్రచారం కూడా నిర్వహించారు. నెల్లూరు సిటీ సీటు విషయంలో తలెత్తిన అంతర్గత విభేధాలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ నుండి తప్పుకుని, వైసీపికి దూరంగా ఉన్నారు. రెపో మాపో తెలుగుదేశం పార్టీలో చేరుతారని తెలుస్తోంది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసిపికి దూరం అవడంతో ఆగమేఘాలపై సిట్టింగ్ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లికి పిలుపించుకుని మాట్లాడారు. నెల్లూరు రూరల్ నుండి పోటీ చేసేందుకు సిద్దంగా ఉండాలని ఆనం విజయకుమార్ రెడ్డికి కూడా జగన్ సూచిస్తూ%౹ా ా% ఎంపిగా మళ్లీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదాల ప్రభాకర్ రెడ్డికి జగన్ సూచించి పంపారు. తర్వాత ఏమైందో ఏమో గానీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని రూరల్ నుండే పోటీ చేయాలని సూచించారు. నెల్లూరు ఎంపిగా ఆనం విజయకుమార్ రెడ్డిని పోటీ చేయిస్తే ఎలా ఉంటుందని కూడా ఆలోచన చేశారు. ఈ నేపద్యంలో ఎంపి విజయసాయి రెడ్డిని రంగంలోకి దింపారు. మీరే నెల్లూరు ఎంపిగా పోటీ చేయాలని కోరగా%౹ా% ఆయన ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించి, తనకు బంధువైన నెల్లూరు వాసి, అరబిందో ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ పెనాక శరశ్చంద్రారెడ్డి పేరును ప్రతిపాదించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో శరత్ చంద్రారెడ్డి ముద్దాయిగా ఉన్నారు. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆర్ధికంగా ఎన్నికల ఖర్చును భరాయించగలడన్న ఉద్దేశ్యంతో శరశ్చంద్రారెడ్డి పేరును నెల్లూరు ఎంపిగా ముఖ్యమంత్రి జగన్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదన చివరి వరకూ ఉంటుందా మధ్యలో మారుతుందా అనేది మాత్రం ఖచ్చితంగా చెప్పలేం. ప్రస్తుతానికైతే శరశ్చంద్రారెడ్డి పేరే ప్రతిపాదనలో ఉంది.

# బనగానపల్లి టు ఉదయగిరి ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :బనగానపల్లి టు ఉదయగిరి ఘాట్ రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉదయగిరి తాలూకా నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని కలిసి బ్రాహ్మణపల్లి వారి గృహములో కలిసి ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి దాదాపు 15 వేల మంది ప్రజానీకాన్ని కి తక్షణ రవాణా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు అలాగే వారు డిఎఫ్ఓ తో ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పి హామీ ఇవ్వడం కూడా జరిగిందని వెంటనే మూడు కిలోమీటర్ల రోడ్డు పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్యాయంగా నా పొలమును ఆన్లైన్లో తొలగించారు

**బాధిత వికలాంగ రైతు కేతు రమణయ్య ఆవేదన**



చేజర్ల ఫిబ్రవరి 17 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) గ్రామానికి చెందిన కేతు రమణయ్య అనే రైతు తన కుడి చేతిని పోగొట్టుకుని వికలాంగుడిగా జీవనం సాగిస్తున్నాడు.అయితే గత 30 సంవత్సరాల నుండి స్థానికంగా ఉన్న 364-20 మరియు 364-21 సర్వే నంబర్లలో గతంలో సిజెఎఫ్ ల్యాండ్ క్రింద ఆ రైతుకు ఆర్డిఓ పట్టాలు మంజూరు చేసారు. అప్పటి కేతు రమణయ్య నుండి రబీ మినుములు పంటలు వేసుకుంటూ అప్పటినుండి జీవనం సాగిస్తున్నాను అయితే ఇటీవల నా పొలము తన పేరు మీద లేదని తెలుసుకొని గతంలో స్పందనలో శ్రీయుత జిల్లా కలెక్టర్ కి మరియు మండల స్థాయి స్పందనలో అర్జీ పూర్వకముగా పలు దఫాలుగా విన్న వించుకోవడం జరిగినది.అయితే ఈరోజు చేజర్ల మండలం తహశీల్దారుని కలిసి నేను సాగు చేసుకుంటున్న 1 ఎకరా 93 సెంట్లు నా పేరు మీద ఉన్న పొలాన్ని అన్యాయంగా తొలగించారని ఆవేదన వ్యక్తపరిచారు.విచారణ చేసి నా పొలం నా పేరు మీద తిరిగి వచ్చేలా చూడాలని స్థానిక ఎమ్మార్వోను కోరడం జరిగినది అంటూ మాముదూరు గ్రామానికి చెందిన వికలాంగుడు రైతు అర్జీ పూర్వకముగా తహశీల్దారుకి విన్నవించుకోవడం జరిగినదని తెలిపారు

# చేసిన అభివృద్ధే నారాయణను గెలిపించబోతుంది : పొంగూరు రమాదేవి వెల్లడి.



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :2014 నుండి 2019 వరకూ మంత్రిగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో నారాయణ చేసిన అభివృద్దే రానున్న ఎన్నికల్లో ఆయన్ను గెలిపించబోతుందని టిడిపి నేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి అన్నారు. నగరంలో ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం 40వ డివిజన్ లో పర్యటించారు. ప్రచారం కోసం 40వ డివిజన్ కు వెళ్లిన రమాదేవికి స్థానిక టిడిపి, జనసేన పార్టీ నేతలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రమాదేవి స్థానిక నేతలతో కలిసి గడప గడపకూ తిరిగారు. నారాయణ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఓటర్లకు అందజేసి వచ్చే ఎన్నికల్లో నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆమెను సాదరంగా ఆహ్వానించి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో నారాయణను ఖచ్చితంగా గెలిపించుకుంటామంటూ హామీ ఇచ్చారు.అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్తుండగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. నారాయణ చేసిన అభివృద్ధి పనులను ప్రజలే తనకు చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వైసీపి ప్రభుత్వంలో నగరంలో అభివృద్ధి జరగలేదని, ఈ సారి నారాయణ గెలిపించుకుంటే అభివృద్ధి కొనసాగుతుందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని రమాదేవి ధీమా వ్యక్తం

# ఎంపీడీవో కార్యాలయానికి చేరిన ఆరోగ్యశ్రీ కార్డులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండల పరిధిలోని 12 సచివాలయాలకు నాలుగో విడత ఆరోగ్యశ్రీ కార్డులు కార్యాలయానికి చేరినట్లు ఎంపీడీవో డి. ఈశ్వ-రమ్మ తెలిపారు శనివారం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధిలో 196 మంది వాలంటీర్లు ఉండగా వారిలో 178 మందికి మిత్ర అవార్డులు ఐదు మందికి రత్న అవార్డులకు ఎంపికైనట్లు ఆమెతెలిపారు త్వరలో ఎంపికైన వారికి ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# ఉదయగిరిలో ఓటు హక్కు పై అవగాహన కల్పించాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఎస్సీ ఎస్టీ కాలనీలలో ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు నోడల్ అధికారులుగా బాలకేశవులు కాజా రహమతుల్లాను నియమించినట్లు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో ఎన్నికల సిబ్బందికి మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు

# గడప గడపకూ కోటంరెడ్డి కుటుంబం : హరనాథపురంలో విస్తృత ప్రచారం.



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సతీమణి సుజిత, కుమార్తెలు హైందవి, వైష్ణవిలు నియోజకవర్గంలోని ప్రతీ గడపకూ వెళ్లి త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడప గడపకు వెళ్తున్న కోటంరెడ్డి కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. తాజాగా శనివారం వారు నెల్లూరు 18వ డివిజన్ పరిధిలోని హరనాథపురంలో పర్యటించారు. ఆ ప్రాంతానికి వెళ్లిన కోటంరెడ్డి కుటుంబసభ్యులకు స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆ ప్రాంతంలోనే నివాసం ఉండే టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను కలిసి కరపత్రాన్ని అందజేశారు. తర్వాత హరనాథపురంలోని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్ధించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్ధించారు. మరో వైపు వైసీపిలో కొనసాగుతున్న మాలమహానాడు నేత కమతం అశోక్ తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో అశోక్ టిడిపిలో చేరారు. అలాగే సౌత్ మోపూరు గ్రామానికి చెందిన రాపూరు అంకయ్య కూడా తన మిత్ర బృందంతో కలిసి కోటంరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జేఏసీ నాయకులు ఉద్యమ శంకరావం ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరియర్స్ జిపిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ మెడికల్ బిల్స్ సమస్యలను పరిష్కరించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రియాజ్ చంద్రశేఖర్ రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక పెన్షనర్ల ఉన్నారు

# విద్యార్థులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుడి నర్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలిస్తూ రెండవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలు గణిత విషయం నందు చాలా మెరుగ్గా ఉన్నవని విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలైన కూడికలు తీసివేతలు బాగాహారాలు, పెంచడాలు చాలా బాగుగా చేయుచున్నారని ముఖ్యంగా గుణింతాలు చాలా బాగుగా చెబుతున్నారని రెండవ తరగతి విద్యార్థులను అభినందించారు. తదుపరి విద్యార్థుల రాగిజావను రుచి చూచి రాగి పిండి, జాగ్రి తగు పాలలో వేసి బాగా రుచికరముగా రాగిజావ తయారు చేయవలెనని రాగిజావ నందు ఏలకులు వేసిన ఇంకా చాలా రుచిగా ఉంటుందని మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు తెలియజేశారు.



పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు ప్రభుత్వం వారు సరఫరా చేసిన రసాయనాలను వాడుతూ ప్రతిరోజు టాయిలెట్స్ ను కనీసం మూడుసార్లు శుభ్రం చేయాలని ఆయాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండల పరిధిలోని నాగూర్ బి గ్రామానికి చెందిన బస్వరాజు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి శాలువాతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో %జుఖుఎం% చైర్మన్ మారుతీ రెడ్డి, రాజు పటేల్ మాజీ సర్పంచ్,మొగులాప్ప, సంతోష్ రెడ్డి %జుఖుఎం% డైరెక్టర్ బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై ఉదయగిరి రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తాసిల్దార్ నెహ్రూ బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమకు రాజ్యాంగం ఇచ్చినటువంటి ఓటు హక్కును సరైన నాయకున్ని ఎంచుకోవాలని కోరారు. అలాగే 18 సంవత్సరాల నిండిన మీ ప్రాంతంలో మీకు ఓటు లేకపోతే ఇక్కడైనా అప్లై చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి తమ ప్రతిభాపాటవాలను, బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా మణి చరణ్, ప్రణయ్, గణేష్, శివారెడ్డి, లిఖిత, మత్స్యగిరి, కిరణ్, అభినవ్, అధికారులు గా హంసిక, ఐశ్వర్య, మత్స్యగిరి, పరుశరాం, క్రిష్ణవేణి తదితరులు తమ పాత్రలు పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. మణి అభినందించి, వారికి బహుమతులు




అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్,

# ఇస్రో అదరహో.

జీఎస్ఎల్వీ ఎఫ్ 14 ప్రయోగం గ్రాండ్ సక్సెస్

ఇక ఎన్ని ప్రయోజనాలో

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అంతరిక్ష కేంద్రంగా అనేక ప్రయోగాలు చేస్తోంది. ఇప్పటికే చంద్రయాన్ లాంటి ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో తాజాగా మరో ఉప గ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టింది. శనివారం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. వాతావరణ మార్పులు వినాశనం కలిగిస్తున్న సమయంలో భారతదేశానికి వాతావరణ అంచనా సామర్థ్యాలను పెంపొందించడమే ఈ మిషన్ లక్ష్యం. కాగా భూస్థిర కక్ష్యలో ఉపగ్రహాలకు అత్యాధునిక వాతావరణ ఉపగ్రహం %×చీూు-3ణూ% సెప్టెంబర్ 2016 నుండి పని చేస్తోంది. అయితే తాజాగా నింగిలోకి దూసుకుపోయిన %+ూూం-ఖీ%14 అనుసంధానంగా పనిచేస్తుంది. దాదాపు 27 గంటల కౌంట్ డౌన్ తర్వాత తర్వాత నింగిలోకి దూసుకుపోతోంది. ప్రతి ఉపగ్రహానికి కాలపరిమితి ఉంటుంది. అంతకు ముందే గ్రహాలకు దీని అనుసంధానం చేయబోతున్నారు. %+ూూం-ఖీ%14.. వాతావరణ మార్పులు, వాతావరణ సంబంధిత సవాళ్లు, వ్యవసాయం, విమానయానం,





విపత్తు నిర్వహణతో సహా వివిధ రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది భూస్థిర బదిలీ కక్ష్యలో వ్యోమనౌకను మోహరించి, భూస్థిర కక్ష్యలోకి పెంచబడుతుంది. భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ పూర్తిగా నిధులు సమకూర్చింది. ఈ అధునాతన ఉపగ్రహం మెరుగైన వాతావరణ పరిశీలనలు, భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ కోసం రూపొందించబడింది. ఈ ప్రయోగంతో అంతరిక్షంలో భారత్ మరోసారి తన ఉనికిని చాటుకుంది.

# పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి. బుర్రు అనిల్ కుమార్.

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని శ్రీ హిందూ జూనియర్ కళాశాల ఆవరణంలో జరుగబోయే పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే వార్షిక పరీక్షల నేపద్యంలో విద్యార్థుల నైపుణ్యాలను,విద్యార్థుల భయాందోళన పోగొటే విధంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చి తీదే విధంగా,పరీక్షలు అంటే భయపడొద్దు అన్నే ఆలోచన తోటి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహించితున్నాము అన్ని అన్నారు. రామన్నపేట మండల వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో, మహేష్,



సురేష్, పవన్, నరేశ్, ఉమేశ్,తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనలకు తిలోధకాలు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి :బాపట్ల జిల్లా, చిన్నగంజాం కాసులు కోసం కొందరు ప్రభుత్వ అధికారులు చేస్తున్న పని ఆశ్చర్యాన్ని ఆవగింపును కలిగిస్తుంది. వివరాలలోకి వెళితే ఉమ్మడి ప్రకాశం జిల్లా, ప్రస్తుత బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సర్వేనెంబర్ 627/3 - 627/4 - 627/5 - 670 /ఏ- 670 /బి - 670/సి 670 /డి -670 /ఈ - 670/ఎఫ్ - 670 /జి- 670/హెచ్ - 670 /2 ఎల్ - 670 /2బి - 670 /2జి- 670/2సి 541/2బి - 541/2సిలో వున్న సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి (డీకే పోరంబోకు) ను ప్రభుత్వం 99 సంవత్సరాల లీజు ప్రాతిపదికన స్నోవైట్ సాల్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి ఉన్నది .అయితే ఈ భూమిపై స్నోవైట్ సాల్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మరియు మరో వ్యక్తికి 2006వ సంవత్సరం నుండి కోర్టు వివాదం నడుస్తూ ఉండగా ఆ ప్రైవేట్ వ్యక్తి సదరు భూమిని ఆన్లైన్ లో ఎక్కించుకునెందుకు అమ్మకాలు జరుపుటకు ప్రభుత్వ సర్వేర్ సర్వే నిర్వహించి అక్రమ ఆక్రమణలు జరుపుతున్నారని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల సమరానికి సిద్ధం కండి : ముఖ్య నేతలకు నారాయణ పిలుపు



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల సమరానికి సంసిద్ధం కావాలని టిడిపి నేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ నేతలకు పిలుపునిచ్చారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల ముఖ్య నేతలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. మరో 50 రోజుల్లోనే రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయని అన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతీ నేత, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. పలు అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను తెలుసుకుని వీలైనంత వరకూ పరిష్కరించాలని సూచించారు. అలాగే ఐదేళ్ల వైసీపి ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించి, తెలుగుదేశం పార్టీపై ఆకర్షితులయ్యాలా పనిచేయాలన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నెల్లూరులో నిలిచిపోయిన అన్నీ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసి ముప్పాళ్ల విజేత రెడ్డి, టిడిపి నగర అధ్యక్షులు మామిడాల మధు పాల్గొన్నారు.

# విశ్వకర్మ పథకం అవగాహన సదస్సు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఈరోజు బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపల్ కమిషన్ కార్యాలయంలో ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్యాలయం విశాఖపట్నం ఆధ్వర్యంలో కే ఎల్ ఎస్ రెడ్డి ఐ ఈ డీ ఎస్ అధ్యక్షతన విశ్వకర్మ పథకం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి. విజయలక్ష్మి, డైరెక్టర్ ఏపి ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, వై.రామకృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి, వందనం అసిస్టెంట్ మేనేజర్ సి ఎస్ సీ.శివకృష్ణ, ఎల్ డి ఎం, తమ్మాజీ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పి .విజయ్ రెడ్డి, లాయర్ %ు% ఎన్ జి ఓ ప్రతినిధి హాజరయ్యారు. బాపట్ల జిల్లా పరిసరాల ప్రాంతాల నుండి 300 మంది కళాకారులు ఈ సదస్సులో పాల్గొని విశ్వకర్మ పథకం అమలు, ప్రయోజనాలు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎం ఎస్ ఎం ఈ డీ ఎఫ్ ఓ అధికారులు మరియు వారి సిబ్బంది ద్వారా పిఎం విశ్వకర్మ దరఖాస్తులలో 60 మంది కళాకారులకు మరియు నమోదు చేసుకున్న అభ్యర్థులకు గుంటూరు నుండి బాపట్లకు వ్యాపార చిరునామా మార్చటం జరిగినది.



# ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన ఉండాలి

**-నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలి**

**సైన్స్ ఎక్స్పోలో ముఖ్య అతిథులు**

గూడూరు, వాస్తవ తెలంగాణ :ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన తో నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్, డి ఆర్ డబ్ల్యు కళాశాల అధ్యాపకులు సౌజన్య, గాయత్రిలు విద్యార్థులకు సూచించారు. శనివారం గూడూరు పట్టణంలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్ ప్రో ను (విజ్ఞాన ప్రదర్శన ను)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్, గూడూరు డిఆర్డబ్ల్యూ కళాశాల అధ్యాపకులు గాయత్రి సౌజన్య రవీంద్ర భారతి పాఠశాల డీన్ శ్రీనివాసులురెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా సైన్స్ ఎక్స్ ప్రో(విజ్ఞాన ప్రదర్శనను) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ శావణి ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిదులు



మాట్లాడుతూ ప్రతివిద్యార్థి నై పుణ్యంతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాల'కు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని చెప్పారు. సైన్స్ ఎక్స్ప్రో లో నైపుణ్యం చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధానంచేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, తల్లిదండ్రులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో

# ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు





మేడిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో BRS పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్...తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టారు,వారు గొప్ప పరిపాలన దక్షకుడని. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది,ఇప్పటికే తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుంది హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతున్నారని, ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేది కాదు అని తొందర్లోనే మళ్ళీ మన కేసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆనంతరం అనారోగ్య కారణంగా కుడి కాలు కోల్పోయిన మాట్ల క్రాంతి కుమార్, భార్య రేణుక పిల్లలు మౌనిక,మానస లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనో ధైర్యం కల్పించడంతో పాటు కుటుంభం ఆర్థికంగా నిలదక్కుకునే విధంగా చిరు వ్యాపారంప్రారంభించుకోవడానికి అవసరమైన నగదు రూ ₹20,000/- ఆర్థిక సహాయం అందజేసారు. ప్రభుత్వం తరపున సహకారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పాటు అవసం-మైన అన్ని సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు,

# ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగం చేసు కోవాలని డిప్యూటీ తహాసిల్దార్ ఎస్ కే. షకీలన్నిసా అన్నారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతలపూడిలో స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పౌరుని ఆయుధం అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఏవో కామేశ్వరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడిందని తద్వారా బాధ్యతాయుతంగా పనిచేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఒక అస్త్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జ్యోతి




తదితరులు పాల్గొన్నారు

# భారతదేశ ప్రజలను నాశనం చేసిన నరేంద్ర మోడీని

# రాబోవు ఎన్నికల్లో ఘోరంగా ఓడించండి (సిపిఐ ఎంఎల్)



ఆలూరు ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్విస్ బ్యాంక్ లో ఉన్న ,స్విజ్జర్ ల్యాండ్ లో ఉన్న నల్లధనం భారతదేశానికి తీసుకరాలేదుభారతదేశం యొక్క అప్పు తేర్చలేదు ప్రతి భారతీయుని అకౌంట్లో 10 లక్షల రూపాయలు జమచేయలేదు మాటతప్పి భారతదేశ ప్రజలను మోసం చేసిన నరేంద్రమోదీ దేవనకొండలో సీపీఐ యంల్ లేబరేషన్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు నియోజకవర్గకార్యదర్శి బోయ మ్యునిస్వామి దేశంలో 80% శాతం ఉన్న హిందువులకుబిజెపిప్రభుత్వం ఏమి చేసింది. ధరలు పెరుగుదల నిరుద్యోగ%శీ% 10సంవత్సరాలుగా ఒక 1లక్ష కోట్ల రూపాయలు అప్పు లు చేసిందికానీ! అభివృద్ధి సూణ్యం అభివృఅంటే ఆదాని, అంబానీ మాత్రమే నా అని, దేశంలో బిజెపి పొరపాటున మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఉండదని అరాచక వ్యవస్థ మొదలవుతుందని సిపిఐ ఎంఎల్ లిబిరేషన్ ఆలూరు కార్యదర్శి మునిస్వామి శనివారం విలేకరుల సమావేశం తో మాట్లాడుతూ అవినీతి లేకుండా చేస్తామని విదేశాల్లో దాగిన నల్ల డబ్బు వెనక్కి తీసుకొస్తానని ప్రతి ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని అని అధికారం లోకి వచ్చిన తర్వాత బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో చేసింది ఏమీ లేదన్నారు ప్రజలు ఇవేవీ అడగకుండా ఉండేందుకు హిందుత్వ దేశభక్తి ముసుగు ధరించి ప్రజలను భక్తి సముద్రంలో ముంచుతున్నారు మళ్లీ 2024 లో దేశంలో 400 పార్లమెంటు స్థానాలను ఇస్తే 1000 సంవత్సరాలు గుర్తుండేలా చేస్తామని అంటున్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి 20024 వరకు 54 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు ఇప్పటివరకు1లక్షల కోట్లు అప్పుచేశారని మళ్లీ కోట్లు అప్పు చేసి దేశాన్ని అమ్మేయ వచ్చునని ఆందోళన కలిగిస్తుందన్నారు భిన్నత్వం ఏకతత్వం కలిగిన దేశం కులాలు మతాలు ప్రాంతాలు ముక్కల ముక్కలుగా విడుగొట్టదన్నారు మాట మాట్లాడితే హిందుత్వం హిందువుల కోసమే బిజెపి అని చెపుతున్నారు కానీ పదేళ్ల కాలంలో చేసిన మేలు ఏమిటి చెప్పాలన్నారు. నూటికి 80% శాతం ఉన్న హిందువుల దేశంలో హిందువులు పేదరికం లో లేరా నిరుద్యోగంతో కడుపులు చేత పట్టుకొని వలసలు వెళుతుంటే నిత్యవసర వస్తువులధరలు పెరుగుదలకు హద్దు లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశభక్తి హిందుత్వమే అనేది రాజకీయ వ్యాపారం ప్రయోజనాల కోసమే వాడుకుంటుందన్నారు. ఇదంతా పేద ప్రజలు గమనిస్తున్నారు ఎన్నికల్లో బిజెపి బిజెపి కూటమిని ప్రజలు ఓడిస్తున్నారు. ప్రజాస్వామిక హక్కులు కాలరాశి నియంత్రత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వం వైఫల్యా లను ప్రశ్నిస్తే వారిపై దేశద్రోహి కేసులు పెట్టడం దాడులు చేయించడం సీబీఐ చేత సోదాలుచేయించడం అక్రమ కేసులు పెట్టడం జరుగు తుందన్నారు. ఇండియా ఆ ప్రకటిత అత్యవసరం పరిస్థితులు వల్ల ఉన్నాయన్నారు దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ఇప్పటికీ రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అప్పుల్లో రైతులు కూరుకపోయారన్నారు బిజెపి హిందువులకే హాయ్ మీ దేశ ప్రజలందరికీ ద్రోహించేసింది బిజెపి కూటమిని ఓడించాలన్నారు రాష్ట్ర ప్రయోజనాలు ఢిల్లీకి తాకట్టు రాష్ట్రం విభజన చట్టాలు ఉన్న ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీ కడప ఒక్క పరిశ్రమ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర హక్కులు ప్రయోజనాలు పాలుక ప్రతిపక్షాలు ఢిల్లీ సుల్తాన్ దగ్గర తాకట్టు పెట్టామని విమర్శించారు రాష్ట్ర విభజన చట్టాలను ఏ ఒకటి కూడా పూర్తి అమలు చేయలేదు అంతేకాకుండా రాష్ట్రం నుండి కేంద్రానికి వెళ్లే పన్ను కేంద్రం నుండి రాష్ట్రానికి కేటాయించిన నిధులు అన్యాయం జరిగింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కానీ ప్రతిపక్ష చంద్రబాబు నాయుడు నోరు విప్పడం లేదు అంతేకాకుండాఎన్ డి ఎ కూటమి లేకపోయినా రైతు చట్టాలకు వ్యతిరేకంగా చట్టాలకు అనుకూలంగా పార్లమెంట్ సభ్యులు సిగ్గులేకుండా ఓటు వేశారని జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల తొ డబ్బులు వృధా చేశారని అభివృద్ధి జరగలేదని చెబుతున్న చంద్రబాబునాయుడు జగన్ కంటే ఎక్కువ పథకాలు ఎలా అమలు చేశారు ప్రజలకు వివరించాలని బిజెపి కుల మత ప్రాంతీయ విబేదాలు సృష్టిస్తున్న నోరు మెదడపడం లేదన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఇద్దరూ వారు వ్యక్తిగత ప్రయోజనాలు అవినీతి కేసుల్లో నుండి బయట పడేందుకు వత్తాసు పలుకుతున్నారు ఇటువంటి నాయకులు ప్రజలు ఓడించాలని రాష్ట్ర ప్రయోజనాలు కోసం దేశ ప్రయోజనాలు కోసం ఇండియా కూటమిని నేను గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబిరేషన్ నాయకులు ధర్మ,వి. ఆంజనేయులు, నాగరాజు, చిన్నదర్మ, రాము, ప్రసాద్, మౌలాలి,మహేష్ తదితరులు పాలగొన్నారు

# వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి):-బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం టెంపుల్ అల్వాల్లో ఆలయమునందు నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమము మూడు రోజులుగా సాగుతుందని మొదటి రోజు స్వామి వారికి అంకురార్పణ మరియు హోమము నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్ ఆలయ కార్యనిర్వాహక అధికారి మఠం వీరేశం, విజయ సారథి ప్రధాన అర్చకులు ఆలయ అర్చకులు రఘు పంతులు వంశీ పంతులు శ్రీనివాస్,పంతులు రామచంద్రరావు,పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హొటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ మున్సిపల్ లో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర హొటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ మరియు మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం హొటల్ యజమాని, పాషా భాయ్, షాదుల్ చిస్తి , మెహబూబ్, హైమద్ హుస్సేన్ , వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ చీఫ్ మెంబర్స్ ,మైనుద్దీన్ క్వారీ సాబ్, తాయారు అలీ మండల అధ్యక్షుడు, అబ్దుల్లా , సుబూర్ సహాబ్, బీసీ సెల్ సాయిలు పాటిల్ , ఎక్స్ జెడ్పిటిసి




చందర్ నాయక్ , ఎస్సీ సెల్ సాయిలు, ఎస్టీ సెల్ నెహ్రూ నాయక్, పండరి రెడ్డి ,కొండల్ రెడ్డి , బక్షిరామ్ , ఇర్ఫాన్ నారాయణఖేడ్ సోషల్ మీడియా భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డిఎస్ పి జి.రవి ని కలిసిన సిపిఎం నాయకులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట డి ఎస్ పి జి.రవి ని శనివారం సిపిఎం జిల్లా నాయకత్వం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాకప్పిసత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గలో శాంతిభద్రతలను కాపాడి, రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనికోరారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎస్సైగా, సీఐగా బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందాలని గుర్తు చేశారు. డి.ఎస్.పి ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,



జె.నరసింహారావు, సిపిఎం నాయకులు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి

# అల్వాల్ లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్,(జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను అల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి సబిత అనిల్ కిషోర్ టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్,అనిల్ కిషోర్ గౌడ్ ఢిల్లీ పరమేష్ ,సతీష్ ,సయ్యద్ మోసిన్,వివిఎన్ రాజు,సరిత రమేష్,సత్యనారాయణ, సందీప్,బాలరాజు,లక్ష్మణ్ యాదవ్,తిరుపతిరావు, ప్రభాకర్,సులోచన,వర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో ఏపీ జెఎసి పిలుపుమేరకుతాలూకా కార్యాలయం

# ముందు ఉద్యోగ జేఏసీ నాయకుల నిరసన దీక్ష.

ఆలూరు ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్:- నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో తాలూకా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు శిబిరం ఏర్పాటు చేసుకుని ఉద్యోగ కార్మికులు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆలూరు తాలూకా జేఏసీ చైర్మన్ మోహన్ మాట్లాడుతూ ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షన్ దారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మరియు పెండింగ్ లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలు డి ఎ, జిపిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, సరెండర్ లీవులు, పెన్షనర్ల అడిషనల్ క్యాన్ టామ్ పెన్షన్, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ సమస్యలను పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వారి సమస్యలను పరిష్కరించి సక్రమంగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వమే ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ చైర్మన్ మోహన్, ఎన్జీవో సెక్రటరీ బాలకృష్ణ, పెన్షనర్స్ అధ్యక్షులు రామకృష్ణ, పెన్షనర్స్ సంఘ సభ్యులు






గోవిందప్ప, మజార్ భాష, యు టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాసిం, ఎస్ టి యు మండల అధ్యక్షుడు అశ్విన్ కుమార్, ఏపీటీఎఫ్ జిల్లా సభ్యులు శేషయ్య, నాలుగవ తరగతి యూనియన్ అధ్యక్షులు రంగస్వామి, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు బసవన్న గౌడ్, ఎన్జీవో సభ్యులు ఉలగప్ప, ఎన్జీవోస్ ఆర్థిక కార్యదర్శి జి శేఖర్ మరియు

# శ్రీ చైతన్యలో స్పోర్ట్స్ మీట్.




చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఏలూరు జిల్లా చింతలపూడి శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ 2024 శారీరిక దృఢత్వానికి క్రీడలు స్థానిక శ్రీ చైతన్య పాఠశాల చింతలపూడిలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైనది విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకంగా దృఢంగా ఉండాలని ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అలాగే ఆటల ద్వారా జ్ఞాపక శక్తి ఆలోచన శక్తి కూడా పెరుగుతుందని విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల పట్ల భక్తువ పెంచాలని శ్రీ చైతన్య పాఠశాల చింతలపూడి యాజమాన్యం విద్యార్థులకు అభినందనలు తెలపడం జరిగింది. అలాగే ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్పోర్ట్స్ 2024 మీట్ కార్యక్రమానికి ఏజీఎం పార్థసారధి , ఆర్ఐ ఉదయ భాస్కర్ , అకాడమి కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు ,పాఠశాల ప్రిన్సిపల్ టి సురేష్ , డీన్ మధు బాబు, ఏవో రవీంద్ర ,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ఎంపీటీసీ గొరిగే నర్సింహా ,నాయకులు బందెల రాములు, బొక్క మాధవరెడ్డి బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్ ,సాల్వే-రు అశోక్ ,కూనూరు ముత్తయ్య, ఎండి ఇనాయత్, సల్ల సత్య ప్రకాష్ ,ముక్కామల సత్తయ్య, ముక్కామల నరేందర్, నోముల శంకర్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, బండ శ్రీనివాస్ రెడ్డి, ధర్నా భాస్కర్, గంగుల రాఘవరెడ్డి, జడ సంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, గోదాస్ ప్రవీణ్ ,అమరేందర్ రెడ్డి, బాసాని రాజు, కల్లూరి నరేష్ ,నక్క నరేందర్, బీరం రాజిరెడ్డి, జడల శాంతి,గంజి బాలమణి ,చిప్పలపల్లి రవి ,అనంత చారి, కోటమ్మ, రవీందర్ చింటూ నరేష్ లింగస్వామి నర్సింహా ,శీను ,తదితరులు పాల్గొన్నారు.

## అనాదాశ్రమం లో వస్తువులు బహుకరణ

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :జట్టా సాగర్,జీవిత భాగస్వామి జట్టా శ్రీవాణి మూడవ వర్ధంతి సందర్భంగా రాయగిరి లోని సహృదయ అనాదాశ్రమంలో కుర్చీలు, నిత్యావసర వస్తువులు దానం చేసిన జట్టా సాగర్ అభినందనీయుడని చిన్న కందుకూరు మాజీ ఉపసర్పంచ్ కల్లేపెల్లి మహేందర్ అన్నారు. శనివారం రాయగిరి శివారులోని సహృదయ అనాదాశ్రమం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జట్టా సాగర్, తన జీవిత భాగస్వామి శ్రీవాణి జ్ఞాపకార్థం అనాదాశ్రమం లో సుమారు 16 ( ప్లాస్టిక్ ) కుర్చీలు, నిత్యావసర వస్తువులు దానం చేసి, మానవత్వాన్ని చాటుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు మాజీ వార్డు సభ్యులు సుబ్బురు శ్రీనివాస్, దాత




జెట్టా సాగర్, నాయకులు సంజీవ,బండ బిక్షపతి, సుధాకర్ , స్వామి, సంతోష్, శ్రీను, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లోని నూతన మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, సి ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు





ఆర్మూర్ ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టులు నూతనంగా వచ్చిన పోలీస్ అధికారి సీఐ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వోలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ... ఎక్కడ ఏ విషయం జరిగిన ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టుల అవసరముంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఇట్టి కార్యక్రమంలో మాజీ నవనాధపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్ (నమస్తే ఇందూర్), ముఖేష్ (లోకల్ టైమ్స్ జిల్లా బ్యూరో), లిక్కి శ్రావణ్ కుమార్ (వాస్తవ తెలంగాణ దినపత్రిక ఆర్మూర్ ఆర్సి రిపోర్టర్)

## రా ..కదిలి రా' అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తింది

- హీరోలా ఎమ్మెల్యే ఏలూరి దొంగపై పోరాడాడు
- ఆయన దెబ్బకు ఆమంచి ఇంటికి కథ కంచికి
- నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా
- వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతాం
- ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు
- రాష్ట్రాన్ని చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశాడు
- ఎమ్మెల్యే ఏలూరికి చంద్రబాబు ప్రశంసలు జల్లు
- ఇంకొల్లు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు



సీఎం జగన్ ఒక సైకో అని ఏపీను చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దొంగపై హీరోలా పోరాడి... పోలీసులను, అధికారులను ఇంటికి పంపాడని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. శనివారం ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'రా ..కదిలి రా' అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు. ఒక వైపు తెలుగుదేశం..మరో వైపు జనసైన్యం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదేనని, అసలు అనుమానమే లేదని చెప్పారు. పరుచూరులో ఎన్నికలకు ముందే గెలుపు ఖాయమైందని పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. జగన్ రెడ్డి పర్చూరు పౌరుషం చూడాలని సవాల్ విసిరారు. పరదాల మాటున తిరిగే జగన్కు భయం పట్టుకుందని, ఇప్పుడు టీవీ అయినా చూడాలని టీవీ అంటే భయం అయితే, మా వాళ్లు వీడియో లింకు పంపుతారని చూడాలని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. జగన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఇంకా 52 రోజులే మిగిలి ఉన్నాయని చెప్పారు. 52 రోజుల తర్వాత టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతాం.. ఆగేదే లేదని హెచ్చరించారు. వైసీపీను భూస్థాపితం చేయడానికి సిద్ధమా అని కేడర్‌ను అడిగారు. రాముడికి కూడా కష్టాలు తప్పలేదని అన్నారు. రాజకీయాలను జగన్ కలుషితం చేశారని.. అలాంటి వ్యక్తిని ఓడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు నీ పని, నీ పార్టీ పని ఫినిష్..ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు..స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజలను చూడు. జగన్ నీకు ఇవే చివరి రోజులు. పర్చూరు సభను చూస్తే నీకు రాత్రులు నిద్ర రాదు. నీ డబ్బు సంచులు.. నీ దౌర్జన్యాలు...నీ అధికార దుర్వినియోగం..అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి. పోయే ప్రభుత్వాన్ని మోస్తే మునిగిపోయేది మీరే. చట్టాన్ని గౌరవించండి. ఖాకీ దుస్తులు వేసుకున్న మీరు మళ్లీ ప్రజల మన్ననలు పొందేందుకు పని చేయాలి. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా... పిచ్చి జగన్ రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు...అలాంటి బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు. మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్ములను అడ్డుకుంటాడు.. కాళ్లు పట్టుకుంటాడు. ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్ , శ్యాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలి పెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు.రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదు రాష్ట్రవ్యాప్తంగా పులివెందుల పంచాయితీ చేస్తావా? మీరు చొక్కాలు మడతపెడితే మా వాళ్లు కుర్చీలు మడతపెడతారు అంటూ సీఎం జగన్ ను హెచ్చరించారు. ఆనాడు నేను అనుకుని ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయాల ముసుగులో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లను తాము అభినందిస్తామని, కానీ వైసీపీకి సేవ చేసే వాలంటీర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని అన్నారు. టీడీపీ వచ్చాక పేదలను ఆదుకుంటామని, రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి. వైసీపీ అధికారంలోకి వచ్చాక పర్చూరులో కబ్జాలు, రౌడీయిజం, దాడులు చేశారు. పర్చూరులో దొంగ ఓట్లు నమోదు చేసి గెలుద్దామని భావించారు. 14 వేల ఫారం-7 దరఖాస్తులు పెట్టారు. ఏలూరి సాంబశివరావు వల్ల ఆమంచి ఇంటికి..కథ కంచికి చేరింది. పర్చూరు గ్రానైట్ వ్యాపారులపై కేసులు పెట్టి వేధించారు. అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి గ్రానైట్ వ్యాపారులను బెదిరించారు. గొట్టిపాటి రవికుమార్ కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. ఇక, బాపట్ల ఎంపీ ఉన్నాడు. కబ్జాలు, బెదిరింపులు, సెటిల్మెంట్లు..ఇవే అతడికి తెలిసింది. చెరుకు తోటలు కాల్చడం తప్ప బాపట్ల ఎంపీకి ఏం తెలుసు? అమరావతి రోడ్లపై మట్టిని కూడా దొంగిలించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు రియల్ సినిమా చూపిస్తారు. జగన్ ఆ బటన్ ఎందుకు నొక్కలేదో బటన్లు నొక్కుతున్నానని చెప్పే జగన్ మద్యపాన నిషేధంపై ఎందుకు బటన్ నొక్కలేదు? అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు అన్నారు. మరి ఆ బటన్ ఎందుకు నొక్కలేదు? వైసీపీ పాలనలో ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం తగ్గింది. జగన్ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పడిపోయింది. రైతును రాజు చేయడం టీడీపీ-జనసేన ప్రభుత్వానికే సాధ్యమన్నారు.ఇంకొల్లు పసుపుమయం ఇంకొల్లులో శనివారం తారకరామా విజయభేరి ప్రాంగణం పసుపు మాయమైంది దారులన్నీ ఇంకొల్లు వైపే కదిలాయి. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో పర్చూరు జనం రా కదలిరా తారకరామా విజయభేరి ప్రాంగణం జాతరను తలపించింది. లక్ష మందికి పైగా ప్రజలు హాజరు కావడంతో పర్చూరు పసుపు కోట గా మారింది. సభా ప్రాంగణం జై చంద్రబాబు జై తెలుగుదేశం జై ఏలూరి అంటూ మార్మోగింది. చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరిపై ప్రశంసల జల్లు కురిపించడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సాంబన్న అభిమానుల్లో ఆనందం వెల్లి విరిసింది. ఎమ్మెల్యే ఏలూరి ఒక నిజాయితీపరుడు .. నేరాలు చేయడం తెలియదు.. హత్యలు చేయడం తెలియదు... దొంగ ఓట్లు చేర్చడం తెలియదు... దొంగతనంగా ఓట్లు తీసేయడం తెలియదు... కానీ హీరో అంటూ ప్రశంసించడంతో ప్రజలు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. జనం జాతరను తలపించడంతో చంద్రబాబు తడుబ్బయ్యారు.

## వేల్పూర్ మండల స్థాయి ఆన్ లైన్ పరీక్ష లో బహుమతులు పొందిన సహస్ర, రితీష్



ఆర్మూర్ ఫిబ్రవరి 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 లో భాగంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున వేల్పూర్ మండలం స్థాయి అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆన్లైన్ పరీక్షలో పి. సహస్ర 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ కుకునూరు, ప్రథమ స్థాయిలో మరియు జే.రితీష్ 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ వేల్పూర్ ద్వితీయ స్థాయిలో బహుమతులు పొందారు. వీరు 22-02- 2024న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యక్షులు పి రఘునాథ్ మరియు వేల్పూర్ మండల భౌతిక మరియు రసాయన జీవశాస్త్ర ఉపాధ్యాయులు మనోహర్ రవిచందర్ కవిత సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన సహస్రను కుక్కునూరు ప్రధానోపాధ్యాయులు టి. హరి చరణ్ అభినందించారు.

## అలరించిన శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం-శ్రీ శారదాధామ కార్యక్రమం





హైదరాబాద్: ఫిబ్రవరి, 17: సుదినం, న్యూస్: హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం-శ్రీ శారదాధామం వార్షికోత్సవ కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిశు మందిరాలు సమాజంలో విలువలు కాపాడడానికి, విద్యారంగంలో సేవలు అందిస్తున్నాయని తెలిపారు. శిశు మందిరాల్లో చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస-్తుతం విద్యారంగంలో అంకితభావంతో సేవలు అందిస్తున్నారని అన్నారు. దేశమంతా కూడా అంకిత భావంతో శిక్షణ పొందిన ఆచార్య బృందం శిశు మందిరాల్లో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రలో శిశు మందిర పూర్వ విద్యార్థి, ఏసీపీ గిరిధర్, శ్రీ సరస్వతి విద్యాపీఠం భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్ర శర్మ, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కోశాధికారి పసర్థి మల్లయ్య, ఆవాస విద్యాలయం అధ్యక్షులు గోకరి అర్జున్ గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యాపేట డి. యస్. పి. జి. రవి కి శుభాకాంక్షలు తెలిపిన బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు



**రెవ. డా. పి. జాన్ మార్క్**
**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ పాస్టర్స్ పెలోషిప్ నాయకులు**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి17( వాస్తవ తెలంగాణ న్యూస్ ):సూర్యాపేట తాళ్లగడ్డ డి. యస్. పి ఆఫీస్ నందు సూర్యాపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి.రవి సార్ కు పాస్టర్స్ పెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు వారి కొరకు ప్రత్యేక ప్రార్ధన చేశారు,గౌరవ సలహా దారులు రెవ. డా. పి. జాన్ మార్క్ ఆశీర్వదించరు. సూర్యా పేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. ఐ. గాబ్రియేల్ శాలువాతో వారిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్. మోజెస్,సీనియర్ పాస్టర్ రెవ. డా. రెమదాల రూబెన్,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్, కోశాధికారి శ్యాగ యాకోబు, పట్టణ కోశాధికారి ఆర్. స్పర్జన్ రాజు, పట్టణ కన్వీనర్ పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పి. మార్క్, పాస్టర్ కుద్ర అపోలో,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ కొమ్ము హొసన్నా, పాల్వాయి అజయ్, కొండేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట లో ఘనంగా మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

**భానుపురి సేవా బృందం రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు అల్పాహారం పంపిణీ**




సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17 (వాస్తవ తెలంగాణ న్యూస్) : తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కెసిఆర్ 70 వ జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు భానుపురి సేవా బృందం రాచకొండ శ్రీనివాస్‌లి ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమం నడిపి తెలంగాణ రాష్ట్రం సాధించిన తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా భానుపురి సేవా బృందం రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని విస్తరించి, మెడికల్ కాలేజ్ తీసుకుని వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట జిల్లా అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని వారు అన్నారు. గర్భిణి మహిళలకు పౌష్టికాహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా డెలివరీ చేసి కెసిఆర్ కిట్ లు అందించారని, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలు చేశారని, కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జీడి భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు,జిల్లా గ్రంధాలయ మాజి చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,కక్కిరేణి నాగయ్య, కౌన్సిలర్ లు నిమ్మల స్రవంతి, ఆకుల కవిత, సల్మా మస్తాన్, మీలా వంశి, బిక్కుమళ్ల కృష్ణ, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మంత్రి



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :చెరువుగట్టు పా-ర్వతీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో శనివారం పాల్గొన్న రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అయన వెంట నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అయన సతీమణి, తదితర స్థానిక జిల్లా నాయకులు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028